TITLE CODE: APTEL16281

తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్

People's Motivation

ఆంధ్రప్రదేశ్ / తెలంగాణ

సంపుటి : 01 | సంచిక : 155 | ఎడిటర్ : ఎం. రమేష్ | సోమవారం, మే 06, 2024 | పేజీలు : 05 | వెల రూ. 5.00/-

# ప్రతి కుటుంబానికి రూ. లక్ష బ్యాంక్ ఖాతాలో వేస్తాం

## బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపణ

**అదే మేం వస్తే పరిమితి ఎత్తేసి రిజర్వేషన్లు పెంచుతామన్న రాహుల్**

**నిరుద్యోగులకు శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తామని వెల్లడి**

లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచి అధికారంలోకి వస్తే.. దేశవ్యాప్తంగా ప్రతి పేద కుటుంబానికి ఏటా లక్ష రూపాయలను బ్యాంకు ఖాతాలో వేస్తామని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ హామీ ఇచ్చారు. ప్రస్తుతం అమల్లో ఉన్న 50 శాతం రిజర్వేషన్ల పరిమితిని ఎత్తివేస్తామని.. జనాభాకు తగినట్టుగా అందరికీ రిజర్వేషన్లు పెంచుతామని ప్రకటించారు. అదే బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని ఆరోపించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నిర్మల్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో రాహుల్ మాట్లాడారు. బీజేపీ పేదల హక్కులను హరించి.. ధనికులకు ప్రయోజనం కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తుందని రాహుల్ గాంధీ ఆరోపించారు. తాము ఇప్పుడు రైతులకు రుణమాఫీ చేస్తామంటే తప్పుపడుతున్నారని.. మరి బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ పెద్దలకు రుణాలు ఎందుకు మాఫీ చేసిందని నిలదీశారు. బీజేపీ సంపన్నులకు 16 లక్షల కోట్ల మేర రుణాలు మాఫీ చేసిందని.. ఆ డబ్బును పేదలకు పంచితే ఒక్కొక్కరికి 25 వేల రూపాయలు వస్తాయని చెప్పారు. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే దేశ రాజ్యాంగాన్ని మార్చేస్తుందని.. రాజ్యాంగం మారితే రిజర్వేషన్లు రద్దు అవుతాయని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తాము గెలిస్తే.. దేశంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగం పక్కాగా అందించే స్కీం తెస్తామన్నారు. యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి ఉపాధి చూపిస్తామని.. ఏడాదిపాటు శిక్షణ, ప్రతినెలా రూ. 8,500 భృతి ఇస్తామని చెప్పారు. దేశంలో ఉన్న 30 లక్షల ఉద్యోగాల ను భర్తీ చేస్తామన్నారు.



# వైసీపీ పాలనలో ప్రజలపై ఖర్చుల భారం





- అశోక్‌నగర్లో 44, 45, 46 వార్డుల ఆత్మీయ సమావేశం
- సమావేశంలో పాల్గొన్న టి.జి భరత్, శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్

కర్నూలు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-

వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలపై ఖర్చుల భారం పెరిగిపోయిందని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలోని అశోక్ నగర్లో 44, 45, 46 వార్డుల ఆత్మీయ సమావేశంలో శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్‌తో పాటు టి.జి భరత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 45 ఏళ్లుగా తనకు కర్నూలు ప్రజలతో అనుబంధం ఉందన్నారు. ఇక్కడి సమస్యలను దగ్గర నుండి చూశానని, ఎమ్మెల్యేగా గెలిచి వీటిని పరిష్కరించి, నగరాన్ని అభివృద్ధి చేయాలన్న తపన తనకుందన్నారు. 45 రోజులుగా కర్నూలులో ఉంటున్న తన ప్రత్యర్థి వైసీపీ నాయకుడికి ఇక్కడి ఇబ్బందులు ఎలా తెలుస్తాయన్నారు. ఒక్క పరిశ్రమ వస్తే కర్నూలు రూపురేఖలు మారిపోతాయన్నారు. కంపెనీలు ఇక్కడకు తీసుకొచ్చే సత్తా తనకుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు ఎమ్మెల్యేగా తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని టి.జి భరత్ కోరారు. అనంతరం ఎం.ఏ షరీఫ్ మాట్లాడుతూ సమావేశానికి హాజరైన ప్రజలను చూస్తుంటే టి.జి భరత్ భారీ మెజారిటీతో గెలుస్తారని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ముస్లింల రిజర్వేషన్లపై వైసీపీ రాజకీయాలు నమ్మొద్దన్నారు. వాజ్‌పేయి హయాంతో పాటు మోడీ హయాంలో సైతం టిడిపి ఎన్డీయేలో భాగస్వామిగా ఉందన్నారు. ముస్లింలను ఎప్పుడూ తెలుగుదేశం పార్టీ ఇబ్బంది పెట్టలేదన్నారు. 4 శాతం రిజర్వేషన్లు రాష్ట్రానికి సంబంధించిన అంశమన్నారు. టిడిపి దీనికి కట్టుబడి ఉందన్నారు. తెలుగుదేశం పార్టీ సంక్షేమ పథకాలు బ్రహ్మాండంగా ఉన్నాయన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీని గెలిపిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి అర్షద్, టిడిపి 44, 45, 46 వార్డుల ఇంచార్జీలు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో ఎన్డీయే కూటమి సభ

- హాజరైన కేంద్రమంత్రి అమిత్ షా, చంద్రబాబు



టీడీపీ అధినేత చంద్రబాబు ఇవాళ ధర్మవరంలో కేంద్రమంత్రి అమిత్ షాతో కలిసి కూటమి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమిత్ షా ప్రసంగం అనంతరం చంద్రబాబు ప్రసంగించారు. ఇవాళ మూడు పార్టీలు కలిసి మీటింగ్ పెడితే ధర్మవరం దద్దరిల్లిందని అన్నారు. నడి ఎండల్లో మీటింగ్ పెట్టినా జనం పోటెత్తారని, జనాన్ని చూసి ఎండలు కూడా భయపడుతున్నాయని ఛమత్కరించారు. దేశంలో రాబోయేది ఎన్డీయే ప్రభుత్వం... మరోసారి మోదీనే ప్రధాని కాబోతున్నారు అని చంద్రబాబు వివరించారు. "మేం చేస్తున్నది ధర్మపోరాటం... ధర్మాన్ని గెలిపించడానికి ప్రజలు సిద్ధం కావాలి. ఎందుకు మూడు పార్టీలు కలిశాయని చాలామందికి అనుమానాలు ఉన్నాయి. ఇవాళ అమిత్ షా వ్యాఖ్యలతో ఆ అనుమానాలన్నీ పటాపంచలయ్యాయి. పొత్తు ఎందుకున్న వారి ప్రశ్నకు అమిత్ షా స్పష్టమైన సమాధానం ఇచ్చారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాలి... ప్రజలు గెలవాలి... దుర్మార్గుడ్ని ఇంటికి పంపించాలి అని అమిత్ షా చాలా స్పష్టంగా చెప్పారు. అందుకే అమిత్ షాను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఏపీ రాజధాని అమరావతిని నాశనం చేశాడు... మూడు ముక్కలాటతో ఏ రాజధాని లేకుండా చేసిన దుర్మార్గుడు ఈ సైకో. కూటమి గెలిచాక అమరావతిని దేశంలోనే నెంబర్ వన్ రాజధానిగా చేసే బాధ్యత తీసుకుంటాం. అమరావతిని ప్రపంచపటంలో పెట్టే బాధ్యతను ఎన్డీయే తీసుకుంటుంది. అమిత్ షా అమరావతికి కట్టుబడి ఉన్నామని తేల్చి చెప్పారు. ఇప్పుడు అడుగుతున్నా సైకోని... ఇక ఏ ముఖం పెట్టుకుని తిరుగుతావ్? పోలవరంకు కట్టుబడి ఉన్నాం... పూర్తి చేస్తామని ప్రధాని మోదీ కూడా స్పష్టంగా చెప్పారు. అవినీతి వల్లే పోలవరం ఆలస్యం అయిందని అమిత్ షా కూడా చెప్పారు" అని చంద్రబాబు వివరించారు. 'పెన్షన్ల కోసం వృద్ధులను పొట్టనబెట్టుకుంటోందీ ప్రభుత్వం. మండుటెండలో సచివాలయాలకు రమ్మని పిలిచారు... ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఈసీ సూచించింది. దాంతో బ్యాంకు ఖాతాల్లో పింఛను జమ చేసి వృద్ధులను మళ్లీ ఇబ్బంది పెట్టారు. ఇలాంటి శవరాజకీయాలు చేసే ముఖ్యమంత్రిని ఇంటికి పంపాలి. కూటమి గెలిచి అధికారంలోకి వచ్చాక రూ.4 వేల పెన్షన్ ను ఏప్రిల్ నుంచే ఇస్తాం. దివ్యాంగులకు పింఛనును రూ.6 వేలకు పెంచుతాం. చేనేత కార్మికులకు ఏడాదికి రూ.24 వేలు ఇస్తాం.

# ప్రజలపై కరెంటు బిల్లుల భారం తగ్గిస్తాం..







- గడ్డా వీధిలో టి.జి భరత్ భరోసా యాత్ర
- టి.జి భరత్‌తో కలిసి ప్రచారం చేసిన శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్

కర్నూలు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-

తమ ప్రభుత్వం వచ్చాక ప్రజలపై కరెంటు బిల్లుల భారం తగ్గిస్తామని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ చెప్పారు. నగరంలోని గడ్డా ప్రాంతంలో ఆయన శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్‌తో కలిసి టి.జి భరత్ భరోసా యాత్ర కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి పెద్దలు, మహిళలు, యువతను కలిసి తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని నాయకులు కోరారు. ఈ ఐదేళ్లలో 5 సార్లు కరెంటు బిల్లులు పెంచారని ఆయన మండిపడ్డారు. పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ముస్లింలు కులం, మతం చూడకుండా తెలుగుదేశం పార్టీని ఆదరించాలన్నారు. కర్నూల్లో 40 ఏళ్లుగా టి.జి కుటుంబం ప్రజాసేవలోనే ఉందన్నారు. అధికారంలో ఉంటే ప్రజలకు మరింత సేవ చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో అభివృద్ధి ఏమీ చేయకుండా ప్రజలకు సమస్యలను మిగిల్చిందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వస్తే సమస్యలన్నీ పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి భవన నిర్మాణ రంగం కార్మికులకు పనులు పెరిగేలా చేస్తామన్నారు. అన్ని వర్గాలకు లబ్ది చేకూరే విధంగా చంద్రబాబు నాయుడు పాలన ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇంచార్జి అర్షద్, తెలుగుదేశం పార్టీ నాయకులు, బూత్ ఇంచార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

# తమ్ముడి గెలుపుకై సోదరి విస్తృత ప్రచారం





- గంగుల అవంతిక ఎన్నికల ప్రచారానికి బ్రహ్మరథం పడుతున్న ప్రజలు
- 2019లో అలుపెరగని ప్రచారం చేసి తమ్ముడిని గెలిపించుకున్న సోదరి గంగుల అవంతిక
- 2024 ఎన్నికల్లో గంగుల అవంతిక ప్రచారానికి ప్రజల నుంచి విశేష స్పందన
- విజయం దిశగా దూసుకెళ్తున్న గంగుల అవంతిక ప్రచారం
- మరో మారు గంగుల నాని కే మా ఓటు వేసి గెలిపించుకుంటా మంటున్న ప్రజలు

**శిరివెళ్ల, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎమ్మెల్యే గంగుల నాని సోదరి గంగుల అవంతిక 2024 ఎన్నికల్లో తమ్ముడి గెలుపు కోసం భగభగలాడే మండుటెండల్లో గడప గడప తిరుగుతూ విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తుంది... 2019లో కూడా అలుపెరగని పోరాటంతో ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగుతూ ప్రచారం చేపట్టారు. తమ్ముడి గంగుల నాని భారీ మెజారిటీతో గెలిపించుకున్నారు. 2019 వైఎస్సార్సీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గ్రామాల్లోని ప్రజలకు ఏలాంటి సమస్య వచ్చినా వెంటనే స్పందించి సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేశారు.

**విజయం దిశగా దూసుకెళ్తున్న గంగుల అవంతిక ప్రచారం..**

శిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో ఆదివారం గంగుల ఆ అవంతిక చేపట్టిన ఎన్నికల ప్రచారం జన సముద్రాన్ని తలపించింది. ఎమ్మెల్యే వైఎస్ఆర్సిపి అభ్యర్థి గంగుల నాని సోదరి అయినా గంగుల అవంతిరెడ్డి ఇంటింటా ప్రచారం సిరివెళ్ల మండలం వైఎస్ఆర్సిపి ప్రెసిడెంట్ ఇందూరి ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో ప్రతి ఇంటికి తిరుగుతూ జగనన్న ప్రభుత్వం చేసిన అభివృద్ధిని వివరిస్తూ ముందుకు కదిలారు. మరోసారి గంగుల నానిని ఆశీర్వదించాలని, పేద వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించి ముఖ్యమంత్రిని చేసుకోవాలని పిలుపునిచ్చారు. పేదలకు అండగా నిలిచే ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తన తమ్ముడు గంగుల నానిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. టిడిపి వారు చెప్పే అబద్ధపు ప్రచారాలు నమ్మవద్దన్నారు. సంక్షేమ పథకాలు మరలా తిరిగి పొందాలంటే జగన్ మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాలన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రసిద్ధ రచయిత, తెలుగు ఉపాధ్యాయురాలుకు ఘన నివాళి అర్పించిన బైరెడ్డి శబరి



**మహానంది/ నంద్యాల, మే 05 (పీపుల్స్ మోటివేషన్):**

మహానంది మండలం తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సీనియర్ తెలుగు పండితురాలు,ప్రసిద్ధ రచయిత్రి, సాహిత్య ఉపన్యాసకురాలు భవాని లీలావతమ్మ హైదరాబాదు దారిలోని జడ్చర్ల వద్ద లారీ(58) ప్రమాదంలో మరణించారు. ఆదివారం నంద్యాల టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్. బైరెడ్డి శబరి భవాని లీలావతమ్మ ఇంటికి వెళ్లి ఆమె భౌతికకాయనికి పూలమాల వేసి ఘన నివాళ్లు అర్పించారు. అనంతరం బైరెడ్డి శబరి మాట్లాడుతూ తిమ్మాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2017 నుంచి ఇక్కడ పనిచేస్తున్నారని , ఉభయ తెలుగు రాష్ట్రాల్లో జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లోనూ పాల్గొని కవిత రచనల ప్రతులను ఆవిష్కరింపజేశారని, తిమ్మాపురం పాఠశాలలో విద్యార్థులతో కవితలు రాయించి" విద్యార్థి కళకవనం " అనే పుస్తకాన్ని ప్రచురింపజేశారని, పలుచోట్ల జరిగిన అష్టావధాన%శీ%, సహస్రావధానం వంటి కార్యక్రమాల్లో పాల్గొని దత్త పది, సమస్యా పూరణంలో పృశ్చకురాలిగా చేసేవారని కొనియాడారు. ప్రముఖ అధ్యాత్మిక ప్రసంగీకులు వద్దిపర్తి పద్మాకర్ రావు, రత్నాకర రావులతో ఘన సత్కారాలు అందుకున్నారని,, జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా మూడు పర్యాయాలు జిల్లా కలెక్టర్ల ద్వారా అవార్డులను అందుకున్నారని, భవాని లీలావతమ్మ మరణం సాహితీ, రచన లోకానికి తీరని లోటని, మనకి ఎన్ని కష్టాలు ఉన్న ఆమెతో పంచుకుంటే చిరునవ్వుల పలకరింపుతో అవి క్షణాల్లో మాయమయ్యేవి. ఆమె మనసు మమతానురాగాలకు తోటలాంటిదని కొనియాడారు. భవాని లీలావతమ్మ తెలుగు భాష ఉన్నతికిఎంతో కృషి చేసేవారని, ఆమె మరణం ఉపాధ్యాయలోకానికి, తీరని లోటని, ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని దైవాన్ని ప్రార్థిస్తున్నానని బైరెడ్డి శబరి అన్నారు.

## కులగణన చేయని మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలి

- డాక్టర్ సంగని మల్లేశ్వర్, ప్రజా సంఘాల జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్





**నర్సంపేట, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

అట్టడుగు వర్గాలు ఆర్థిక సామాజిక రాజకీయాల్లో రాణించలేకపోవడానికి కులగనన లేకపోవడమే కారణమని 2014 ఎన్నికల్లో వల్లే వేసిన మోడీ దశాబ్దం కాలం పాటు పరిపాలించి కులగల చేయకపోవడం ఓబీసీలను అవమానపరచడమేనని ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్, ఫులే ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగం మల్లేశ్వర్ అభిప్రాయపడ్డారు. ఈరోజు నర్సంపేట పట్టణ కేంద్రంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రజా సంఘాల జేఏసీ వైస్ చైర్మన్, పూలే ఆశే సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకుందాం, సామాజిక న్యాయాన్ని సాధించుకుందాం, కేంద్రంలో మార్పు కోసం ఓటేద్దాం అనే రెండు పేజీల కరపత్రం ఆవిష్కరించి, మాట్లాడుతూ మోడీ ప్రభుత్వానికి ముందు చూపు లేని కారణంగా 70 శాతం ఉన్న దేశ సంపద ఉన్నత స్థాయిలోని 10శాతం ప్రజలకు మాత్రమే దక్కి,80 కోట్ల పేద ప్రజలు ఆర్థిక సంక్షేమంలో చిక్కిపోయినారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని గద్దెనెక్కిన మోడీ పాలన కాలంలో 30 కోట్ల మంది యువకులు నిరుద్యోగులుగా మారడానికి బీజేపీ కారణం కాదా? అని ప్రశ్నించారు. మోడీ సర్కార్ పాలనలో సామాన్యుని జీవనయానంలో డిజిల్, పెట్రోల్, గ్యాస్, ఉప్పు, పప్పు పై జిఎస్టి వేసి ఉసురు తీసిందని దూయబట్టారు.కులగణన చేస్తామని గద్దెనెక్కిన మోడీ ప్రభుత్వం ఓబీసీల కులగణన చేయకుండా దాట వేసింది. కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో ఓబీసీల కోట 27శాతం ఉండగా అందులో ప్రతి శాతం కూడా నింపలేదని అందుకోసం 56 శాతం ఓబిసిలు తెలంగాణ మాదిరిగానే కేంద్రంలో మార్పు కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు సద్వినియోగం చేసు కోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఫూలే ఆశయ సాధన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గట్టి ఎల్లయ్య, పాస్ నాయకులు అప్పని సతీష్ కుమార్, తెలంగాణ జేఏసీ నాయకులు డాక్టర్ వంగల సుధాకర్, మేడిశెట్టి శ్రీనివాసరావు, వడ్డే కుమార స్వామి, లక్కర్స్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల తర్వాత తాను పారిపోయే వ్యక్తిని కాదు, ప్రజలకు అందుబాటులో ఉంటా









- భారీగా స్వాగతం పలికిన టీడీపీ, జనసేన శ్రేణులు
- ప్రచారంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ ప్రవీణ్, మాజీ ఎం.పి.టి.సి నరసింహా, టీడీపీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు
- తనకు ఒక్క అవకాశం ఇచ్చి ఎంపీగా గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపుతా..బస్తిపాటి నాగరాజు

**కర్నూలు/కృష్ణగిరి, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఎన్నికల తరువాత తాను పారిపోయే వ్యక్తిని కాదని, ప్రజల మధ్యనే ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు.. కర్నూలు జిల్లా కృష్ణగిరి మండలంలోని ఎరుకల చెరువు గ్రామంలో పత్తికొండ అసెంబ్లీ కూటమి అభ్యర్థి కే.ఈ శ్యామ్ కుమార్ తో కలిసి నాగరాజు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ.. సాధారణ ఎం.పీ.టీ.సీ ఆయన తనకు ఎంపీ టికెట్ ఇచ్చిన ఘనత తెలుగుదేశం పార్టకి చెందిందన్నారు.. తన పై ఎంతో నమ్మకంతో చంద్రబాబు ఎం.పి టికెట్ ఇచ్చినందుకు కృత్ఞతలు తెలిపారు..తనకు ఒక్క అవకాశం ఇచ్చి పార్లమెంట్ కి పంపుతే సమస్యల పై పోరాడుతానని స్పష్టం చేశారు..ఇక వైసీపీ ప్రభుత్వం నవరత్నాలు, పథకాల పేరుతో 15 లక్షల కోట్లు అప్పు చేసి, రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసాడని మండిపడ్డారు.. జగన్ రాష్ట్రాన్ని పాలించడంలో విఫలం చెందాడని, ఆయనను ఇంటికి పంపేందుకు సమయం ఆసన్నమైందన్నారు... గత ఎన్నికల్లో జగన్ ని గెలిపించాలని కుటుంబ సభ్యులు ప్రచారాలు చేసారని, ఇప్పుడు సొంత చెల్లెలు తన అన్నకు ఓటు వెయ్యొద్దని చెబుతుండటం జగన్ అరాచక పాలనకు నిదర్శమని విమర్శించారు...ఇక రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్య పడుతుందన్న ఆయన.. రాష్ట్రంలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు.. ఇక రెండు ఓట్లు సైకిల్ కి వేసి ఎంపీ గా తనను, ఎమ్మెల్యే గా కే.ఈ శ్యామ్ కుమార్ ని గెలిపిస్తే .. ఇద్దరం కలిసి పత్తికొండను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని నాగరాజు హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రవీణ్, మాజీ ఎం.పి.టీ.సి నరసింహ టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగు దినపత్రిక
# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

సోమవారం । మే । 06 । 2024

జనరల్ న్యూస్ 03

# జిల్లాలో సోమవారం నుండి పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం












- **ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ ప్రక్రియను నిర్వహించండి**
- **జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన**

**కర్నూలు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారుల పరిధిలో సోమవారం నుండి మే 8 వ తేది వరకు పోస్టల్ బ్యాలెట్, హెూం ఓటింగ్ ప్రక్రియ జరుగనుందని, ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా సంబంధిత ప్రక్రియలను నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి/జిల్లా కలెక్టర్ డా జి.సృజన అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ నిర్వహణ, హెూం ఓటింగ్ అంశాల పై రిటర్నింగ్ అధికారులతో జిల్లా కలెక్టర్ డా జి.సృజన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన షెడ్యూలు, వెన్యూ వివరాలను పొలిటికల్ పార్టీలు, అభ్యర్థులకు ముందుగానే తెలియచేయాలని అధికారులను ఆదేశించారు..అలాగే ఫెసిలిటేషన్ సెంటర్ లలో పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన ఓటర్లకు దిశా నిర్దేశం చేసేందుకు వీలుగా ఖచ్చితంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా వేచి ఉన్న వారి కొరకు షామియానా, త్రాగునీరు, కుర్చీలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్లకు టోకెన్ సిస్టం అమలు చేసి క్రమ పద్ధతిలో ఓటింగ్ జరిగేలా చూడాలన్నారు. పోలీస్ సెక్యూరిటీ, మంచి మైక్ సిస్టం ను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో విధులు నిర్వహించే సిబ్బందికి అవసరమైన స్టేషనరీ, కుర్చీలు, టేబుల్ లు ఇప్పటికే ఏర్పాటు చేసుకొని ఉండాలన్నారు. ఓటింగ్ సీక్రసీ ని కాపాడేలా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేయాలన్నారు.. ఫెసిలిటేషన్ సెంటర్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం తో పాటు మొత్తంప్రక్రియను వీడియోగ్రఫీ చేయించాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించే ముందు ట్రంక్ బాక్స్ ఖాళీగా ఉందనే విషయాన్ని వీడియోలో రికార్డు చేయించడంతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఏజెంట్లకు చూపించాల్సిన అవసరం ఉందని, అదే విధంగా ప్రక్రియ పూర్తయిన తర్వాత వారి ముందే ట్రంక్ బాక్స్ ను లాక్ వేసి సీల్ వేయాల్సిన అవసరం ఉందన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ పూర్తైన అనంతరం అభ్యర్థుల సమక్షంలో లోకల్ ట్రెజరీ లో డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. ఫెసిలిటేషన్ సెంటర్లో విధులు నిర్వహించే సిబ్బంది రేపు ఉదయం 7 గంటలకు విధులలో ఉండాలన్నారు. అవసరమైనంత మంది గెజిటెడ్ అధికారులను సిద్ధంగా ఉంచుకోవాలని కలెక్టర్ రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. మే 6 నుండి 8 వ తేదీ వరకు ప్రతి రోజు ఫెసిలిటేషన్ సెంటర్లలో ఎంతమంది ఎసెన్షియల్ సర్వీసెస్, పోలీస్, పిఓ, ఎపిఓ, ఓపిఓ లు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేశారనే నివేదిక ఇవ్వాల్సి ఉంటుందని అందుకు సంబంధించిన సెగ్రిగేషన్ పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెూమ్ ఓటింగ్ కి సంబంధించి ఎవరి ఇంటికైతే వెళ్లి ఓటు వేయించుకుంటున్నారో సంబంధిత ఓటర్లకు ముందు రోజే సమాచారం ఇవ్వడంతో పాటు సంబంధిత సమాచారాన్ని వ్రాసి బయట వారి ఇంటి గోడ మీద అతికించే విధంగా బిఎల్ఓ లకు ఆదేశాలు జారీ చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. హెూమ్ ఓటింగ్ చేయించుటకు వెళ్లే మొబైల్ పోలింగ్ టీమ్ లు ఖచ్చితంగా అవసరమైన స్టేషనరీ తీసుకొని వెళ్లడంతో పాటు, హెూమ్ ఓటింగ్ ప్రక్రియ మొత్తం వీడియోగ్రఫీ చేయించాలన్నారు. హెూమ్ ఓటింగ్ కి సంబంధించిన సమాచారాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులకు కూడా తెలియజేయాలన్నారు. అదే విధంగా ఓటింగ్ ప్రక్రియ ప్రారంభించే ముందు ట్రంక్ బాక్స్ ఖాళీగా ఉందనే విషయాన్ని వీడియోలో రికార్డు చేయించడంతో పాటు రాజకీయ పార్టీల ఏజెంట్లకు చూపించాల్సిన అవసరం ఉందని, అదే విధంగా వారి ముందే ట్రంక్ బాక్స్ ను లాక్ వేసి సీల్ వేయాల్సిన అవసరం ఉందని, ప్రక్రియ అనంతరం అభ్యర్థుల సమక్షంలో లోకల్ ట్రెజరీ లో డిపాజిట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఫెసిలిటేషన్ సెంటర్ లలో జరగనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను, హెూమ్ ఓటింగ్ ప్రక్రియను అబ్జర్వర్లు పర్యవేక్షిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు. టెలి కాన్ఫరెన్స్ లో పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏపీని గంజాయికి అడ్డాగా మార్చేశారు : గౌరు చరిత రెడ్డి

- **గంజాయికి బానిసలైపోతున్న విద్యార్థులు చాక్లెట్లు బిస్కెట్లల్ల దొరుకుతున్న గంజాయి**

**కల్లూరు/పాణ్యం, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కల్లూరు మండలం చెట్ల మల్లాపురం, నాయకల్లు, కొంగనపాడు గ్రామాలలో సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరిత రెడ్డి ఆదివారం రోడ్ షో కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ.. జగన్మోహన్ రెడ్డి ఐదు సంవత్సరాల పాలనలో ఏపీని గంజాయి కి అడ్డాగా మార్చేశారు అని ఆమె విమర్శించారు. ఈ కార్యక్రమంలో చెట్ల మల్లాపురం గ్రామ నాయకులు తిమ్మారెడ్డి, సోమేశ్వరయ్య, కురువ సుధాకర్, చాకలి లోకేష్, నాయకల్లు గ్రామ నాయకులు నీలకంఠం ,గురురాజు, కొంగన గ్రామ నాయకులు వినోద్, గోరంట్ల నాగయ్య, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, ఎంపీపీ వాకటి మాధవి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఎన్.వి రామకృష్ణ, తడకనపల్లె సర్పంచ్ సహారా బి, పందిపాడు గ్రామం శేఖర్ చౌదరి, సల్కాపురం దేవేందర్ రెడ్డి, బిజెపి నాయకుడు సోమశేఖర్, జనసేన పార్టీ మండల అధ్యక్షుడు బజరన్న, టిడిపి బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దళితులను మోసం చేసింది వాస్తవం కాదా? బుగ్గన-కోట్ల



**బేతంచర్ల, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

2014 స్థానిక సంస్థల ఎన్నికలలో దళితులైన రూబెన్ భార్య సుబ్బమ్మకు ఎంపీపీ టికెట్ ఇస్తానని ఆశ చూపి రూ.20 లక్షల రూపాయలు తీసుకొని,చివరి నిమిషంలో మీకు అనుకూలంగా ఉన్న కిట్టమ్మకు ఎంపీపీ పదవి ఇవ్వడం మోసం కాదా బుగ్గన అంటూ కోట్ల సెటైర్లు వేశారు. విద్యావంతురాలైన సుబ్బమ్మను కాదని మీకు అనుకూలమైన,నీ మాటకు ఎదురు చెప్పని కిట్టమ్మకివ్వడం ఎంతవరకు సమంజసం అంటూ ఎద్దేవా చేశాడు. కోట్ల కుటుంబం ఏనాడు ఎవరి దగ్గర పైసా తీసుకోకుండా ప్రజా సేవలో వందేళ్ల కాలం నుంచి కొనసాగుతున్నామని, నీవు ఇటీవలే ఎమ్మెల్యేగా గెలిచి మంత్రివై అనతి కాలంలో ఆ కోట్లకు పడగలెత్తావని, నీవు రాజకీయాలకు రాకముందు, వచ్చిన తర్వాత నీ ఆస్తులపై మా ఆస్తులపై చర్చకు సిద్ధమా అంటూ సవాల్ విసిరారు.ఎంపీపీ పదవి కోసం 20 లక్షలు తీసుకొని దళితులను నట్టేట ముంచడం నీకు పరిపాటుగా మారిందని, నమ్మించి మోసం చేయడం నీ సహజ నైజం అంటూ ఎద్దేవా విమర్శలు గుప్పించాడు.ఇటీవల ఎన్నికల అఫిడవిట్ లో ఎన్నికల ఫారాన్ని అసంపూర్తిగా నింపి ఖాళీగా ఉంచడమే కాకుండా, ఆర్వో ని బెదిరించి నామినేషన్ పత్రాన్ని సరి చేసుకున్నది వాస్తవం కాదా అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అలాగే పాణ్యం సిమెంట్ ఫ్యాక్టరీ ని అడ్డుపెట్టుకొని కోట్ల రూపాయలను దండుకున్నది ఎక్కడికి పోవాలని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే,నీవు చేసిన ఘన కార్యాలపై విచారణ జరిపి, చర్యలు తీసుకోవడం తథ్యం మని జోస్యం చెప్పారు.ఎలాంటి అవినీతి మరకలేని తమ కుటుంబ సభ్యులపై విమర్శలు చేయడం తగదని,చేతనైతే నిరూపించు అంటే మరోమారు సవాలు విసిరారు.ఈ పత్రికా విలేకరులసమావేశంలో మండల కన్వీనర్ ఎల్ల నాగయ్య, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, ఆనంద్ రెడ్డి, బుగ్గన ప్రసన్న లక్ష్మీ, గౌరు రామి రెడ్డి, భేమేష్ రెడ్డి, తిరుమలేష్ చౌదరి, షేక్షా చౌదరి, రవీంద్ర నాయక్, రూబెన్, మేకల నాగరాజు,జన సేన మద్దిలేటి,తదితరులు పాల్గొన్నారు.

## టి.జి భరత్ ఎమ్మెల్యే అవ్వబోతున్నారు..

- **శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్**
- **వైసీపీని వీడి టిడిపిలో చేరిన బండిమెట్ట యువకులు**






**కర్నూలు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ రానున్న ఎన్నికల్లో గెలిచి ఎమ్మెల్యే అవ్వబోతున్నారని శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఏ షరీఫ్ అన్నారు. టి.జి భరత్ కార్యాలయంలో బండిమెట్ట ప్రాంతానికి చెందిన యువకులు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. శాసనమండలి మాజీ చైర్మన్ షరీఫ్, టి.జి భరత్‌లు యువకులకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం షరీఫ్ మాట్లాడుతూ వైసీపీ చేసిన అభివృద్ధి ఏమీ లేదని, అందుకే 4 శాతం రిజర్వేషన్లు తీసేస్తారని బీజేపీని అడ్డం పెట్టుకొని ఓట్లు కొల్లగొట్టాలని చూస్తోందని మండిపడ్డారు. 4 శాతం రిజర్వేషన్ల గురించి ముస్లింలు ఆందోళన చెందాల్సిన అవసరమే లేదన్నారు. తాము రాష్ట్ర అభివృద్ధి కోసమే బీజేపీతో పొత్తు పెట్టుకున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ 10 లక్షల కోట్ల అప్పుల్లో ఉందన్నారు. రాష్ట్రానికి ఆదాయం రావాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన నాయకత్వంలోనే రాష్ట్రానికి పరిశ్రమలు, ఐటి కంపెనీలు పెట్టేందుకు పెట్టుబడిదారులు ముందుకు వస్తారని తెలిపారు. ఏపీకి రాజధాని లేదని.. చంద్రబాబు ఉంటే అమరావతి నిర్మాణం పూర్తయ్యేదని పేర్కొన్నారు. 125 నుండి 130 సీట్లతో తాము గెలవబోతున్నట్లు షరీఫ్ చెప్పారు. కర్నూల్లో ముస్లింలు ఎక్కువగా ఉన్నారని.. టిడిపిలో చేరిన ప్రతి ఒక్కరూ వీధివీధికి వెళ్లి ప్రజలకు వాస్తవాలు చెప్పి చైతన్యం తీసుకురావాలని సూచించారు. టి.జి భరత్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పార్టీలో చేరిన వారిలో ముజాహిద్, జుబేర్, జిబ్రామ్, తదితరులు ఉన్నారు.

తెలుగు దినపత్రిక
పీపుల్స్ మోటివేషన్
People's Motivation

## బలిజల సంక్షేమం కోసం కృషి చేస్తాం: ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణంలోని ఎస్ఎన్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం బలిజల ఆత్మీయ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నంద్యాలలో తెలుగుదేశం పార్టీకి బలిజలకు ఆత్మీయ సంబంధం ఉందని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక బలిజ కల్యాణ మండపం పూర్తి చేయడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. బలిజలు కాపు సంక్షేమం కోసం తెలుగుదేశం మేనిఫెస్టోలో ప్రతి ఏటా 3000 కోట్ల రూపాయలు చొప్పున మొత్తం 15 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తామని ఆయన తెలిపారు. మాజీ మంత్రి రామచంద్రయ్య మాట్లాడుతూ వైసిపి నుండి రాజీనామా చేసి బయటకు వచ్చానని వైసిపి గ్రేటర్ రాయలసీమలో బలిజలకున్న రెండు అసెంబ్లీ సీట్లు దర్శి, చిత్తూరు సీట్లను బలిజల స్థానంలో రెడ్లకు ఇచ్చారని, ఇదే సమయంలో తెలుగుదేశం ,జనసేన, బిజెపి కూటమి నెల్లూరు, రాజంపేట తిరుపతిలలో బలిజలకు స్థానం కల్పించారని, తెలుగుదేశం జనసేన కూటమి మాత్రమే బలిజలకు న్యాయం చేస్తుందని బలిజలంతా తెలుగుదేశం జనసేన బిజెపి కూటమినీ అఖండ భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, నియోజకవర్గ టిడిపి జిల్లా అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్ గౌడ్, ఎన్ ఎండి ఫిరోజ్, బలిజ రాష్ట్ర స్థాయి నాయకులు రామచంద్రయ్య, ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ కార్యదర్శి ఏవి ఆర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎద్దుల బండిపై వినూత్న రీతిలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన గౌరు చరితరెడ్డి





**కల్లూరు/ పాణ్యం, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కల్లూరు మండలం ఉలిందకొండ గ్రామ పంచాయతీలో పాణ్యం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గౌరు చరితరెడ్డి వినూత్న రీతిలో ఎద్దుల బండిపై ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలంటే తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టిడిపి ఎంపీ అభ్యర్థి బైరెడ్డి శబరి, కర్నూలు జిల్లా ఉమ్మడి జనసేన పార్టీ అధ్యక్షులు చింతా సురేష్ కుమార్, మండల అధ్యక్షుడు రామాంజనేయులు, పూసలూరు ప్రభాకర్ రెడ్డి, పాణ్యం తెలుగు యువత అధ్యక్షుడు జువ్వాజి గంగాధర్, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి కాసాని మహేష్ గౌడ్, ఉలిందకొండ గ్రామ నాయకుడు రమణ, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తా..









**● బి.క్యాంపులోని గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులతో మాట్లాడిన కర్నూలు టిడిపి అభ్యర్థి టి.జి భరత్**

**కర్నూలు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలుకు పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ అన్నారు. నగరంలో ఉన్న స్విమ్మింగ్ పూల్, బి.క్యాంపు గ్రౌండ్‌లో వాకర్స్, క్రీడాకారులను ఆయన కలిసి మాట్లాడారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని టి.జి భరత్ కోరారు. 40 ఏళ్లుగా నిస్వార్థంగా కర్నూలు ప్రజలకు సేవ చేస్తున్నట్లు ఆయన గుర్తు చేశారు. కుల,మతాలకు అతీతంగా ప్రజలకు మంచి చేశామన్నారు. క్రీడాకారులకు ఎల్లప్పుడూ అండగా ఉండి ప్రోత్సాహం అందించామన్నారు. అధికారంలో ఉంటే కర్నూలును ఎక్కువ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. పారిశ్రామికవేత్తగా తనకున్న అనుభవంతో తప్పకుండా కంపెనీలు తీసుకొస్తానని పేర్కొన్నారు. ఈ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. యువతకు ఉద్యోగాల నోటిఫికేషన్లు లేకుండా పోయాయన్నారు. కర్నూలు ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను క్షేత్రస్థాయిలో చూసి 6 గ్యారెంటీలు తీసుకొచ్చినట్లు చెప్పారు. తాను గెలిచి, తమ ప్రభుత్వం వచ్చాక ఐదేళ్లలో వీటన్నింటినీ పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు. ప్రజలు తనకు ఎమ్మెల్యేగా ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా క్రికెట్, బాస్కెట్ బాల్, వాలీబాల్ ఆడి క్రీడాకారులను ఆయన ఉత్సాహ పరిచారు.



# నాయకులను తయారు చేసే కర్మాగారం తెలుగుదేశం పార్టీ: ఫరూక్





**● వైసిపి నేతల భూకబ్జాలు రెవెన్యూ అక్రమాలపై విచారణలు జరిపిస్తాం**

**నంద్యాల, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

నంద్యాల పట్టణం 12వ వార్డు బాలాజీ కాంప్లెక్స్ నందు వార్డు కౌన్సిలర్ కండే శ్యాంసుందర్ లాల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఫరూక్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అధికారంలోకి వచ్చాక శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, గంజాయి నాసిరకం మద్యం పెరిగాయని, గంజాయి వల్ల ఒక తరం నాశనం అయిందన్నారు. నాయకులను తయారు చేసే కర్మాగారం టిడిపి. తెలంగాణకు ఇద్దరు సీఎంలను ఇచ్చింది టిడిపినే అని అన్నగారి నుండి చంద్రబాబు నాయుడు వరకు ఇదే వరవడి కొనసాగిస్తున్నారని వైసీపీలో కూడా 30% టిడిపి వారే ఉన్నారని ఆయన అన్నారు . అలాగే నంద్యాలను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకొని నంద్యాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని మంచినీటి సమస్య, రోడ్ల సమస్య, కాలువల సమస్య పరిష్కరించి నంద్యాలను నందనవనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే మే 13న జరిగే ఎన్నికల్లో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నన్ను, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బైరెడ్డి శబరిని ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.



తెలుగు దినపత్రిక

# పీపుల్స్ మోటివేషన్
People's Motivation

సోమవారం । మే । 06 । 2024

జనరల్ న్యూస్ 05

# బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి 200 మంది చేరిక





- **కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన :**
- **డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు**
- **డాక్టర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఏఐసిసి కోఆర్డినేటర్**

**శ్రీరంగాపూర్/ వనపర్తి, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

శ్రీరంగాపూర్ మండల కేంద్రానికి చెందిన ప్రస్తుత మాజీ సర్పంచ్ వినీలరాని కురుమయ్య ముఖ్య అనుచరులు తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో 200 మంది చేరారు చిన్నారెడ్డి మాట్లాడుతూ అందరూ సమన్వయంతో కలిసి పని చేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రతి ఒక్కరూ కలిసి పని చేస్తూ మన ప్రజా ప్రభుత్వా సంక్షేమ పథకాలు ప్రజలకు చెరవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో శ్రీ రంగపుర్ ప్రస్తుత మాజీ సర్పంచ్ వినీలారాణి ,సింగల్ విండో వైస్ చైర్మన్ బి.వెంకటస్వామి,మాజీ ఉప సర్పంచ్ %ఉ% టౌన్ బిఆర్ఎస్ అధ్యక్షులు మహేష్ గౌడ్,వార్డ్ మెంబర్లు ఆంజనేయులు,అనిత,అర్జున్, రేణుకమ్మ,విద్య కమిటీ చైర్మన్ బిసన్న,శేఖర్,%దీ%.ఆంజనేయులు,మూర్తి, పరుషా రాముడు,నగశేశి,శ్రీను,తిరుపతయ్య, సత్యనారాయణ,%దీ%.శ్రీ రాములు,చిన్న బిసాన్న,సూర్య రవి, బుడ్డ ఎల్లయ్య తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ జడ్పిటిసి మరియు డిసిసి అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రాములు యాదవ్ , శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు విష్ణు, వర్కింగ్ ప్రెసిడెంట్ రామచందర్, శ్రీరంగాపూర్ టౌన్ అధ్యక్షులు కుమ్మరి గోవిందు, రామచంద్రి, మద్దిలేటి,రామరాజు, శీను, బహుజన రమేష్, గంగన్న, సోప్పరి రమేష్,గంగాధర్, ల్యాబ్ సురేష్, తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ కోసమే రాజకీయాల్లోకి వచ్చా : భూషినేని వీరుపాక్షి





**ఆస్పరి, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆలూరు నియోజకవర్గం ఆస్పరి మండలం డి కోటకొండ, కైరుప్పల గ్రామాలలో విస్తృతగా సాగుతున్న ఎన్నికల ప్రచారం, బహిరంగ సభ నిర్వహించారు పెద్ద ఎత్తున వైయస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొని ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థి బుసినెని వీరుపాక్షి, ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్ జె సి ఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేందర్ రెడ్డి కి పూలమాలలు శాలువలతో సత్కరించి జరిగింది సురేందర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు చేపిన హామీలు నమ్మవద్దు, మంచి చేసింటే నాకు ఓటు వేయండి అన్ని చెప్పే దమ్ము చంద్రబాబు కు వుంద ? మంచి చేసింటే నాకు ఓటు వేయండి అన్ని జగనన్న అడుగుతున్నాడు,40 ఏళ్ళ ఇండస్ట్రీ అన్ని చెప్పుకునే చంద్రబాబు 2014 లో చేపిన హామీలలో ఒకటి అయిన చేసాడ్డు ఆ,సంక్షేమ పథకాలు రావాలి అంటే జగనన్న సీఎం కావాలి, జనం మెచ్చిన నాయకుడు జనాల హృదయాలు చిరస్థాయిగా నిలిచిపోయిన జగన్మోహన్ రెడ్డి అందుకనే సీఎంగా జగన్మోహన్ రెడ్డి రావాలి జగనన్న ప్రవేశపెట్టిన మేనిఫెస్టోని తూచ తప్పకుండా 99 శాతం ప్రజల సన్నిధిలోకి తీసుకొని రావడం జరిగింది అని తెలియజేశారు అదేవిధంగా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన మేనిఫెస్టో అని ప్రతి పేదవాడికి చేరి పేదవాడి గుండెల్లో నిలిచిపోవడం జరిగిందని తెలియజేశారు అమ్మ ఒడి, నాడు నేడు జగనన్న విద్య దీవెన ఆరోగ్యశ్రీ వైద్యంలో ఏమాత్రం తగ్గకుండా కార్పొరేట్ వైద్యానికి దీటుగా ఉంటుందని తెలియజేశారు వాలంటరీ విధానం పింఛన్ల విధానం ఇలా చాలా పథకాలు ఉన్నాయని తెలియజేశారు మే 13న జరిగే ఎన్నికలలో అసెంబ్లీ అభ్యర్థి విరుపాక్షి, పార్లమెంట్ అభ్యర్థి బివై రామయ్య లకు ఓటు వేయించి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. భూశినేని వీరుపాక్షి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆలూరు నియోజకవర్గం సమస్య నా సమస్యకు తీసుకొని ప్రతి ఒక్క సమస్యను తీరుస్తానని సంక్షేమ పథకాలు మరియు మ్యానిఫెస్టో గురించి ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమం లో జడ్పీటీసీ ఎంపీపీ, డి కోటకొండ కైరుప్పల ఎంపీటీసీలు, సర్పంచులు వైస్సార్సీపీ పార్టీ మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురవలకు పెద్దన్నలా ఉంటా

- **రాజకీయంగా కురువలను గుర్తించి పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీ**
- **జిల్లాలో 40 ఏళ్లుగా కురవలకు ఎం.పి, ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన దాఖలు లేవు**
- **కురువ సామాజిక వర్గానికి చెందిన తనకు ఎంపీ టిక్కెట్ ఇచ్చిన ఘనత చంద్రబాబు కే దక్కుతుంది**
- **ఎంపీ సీటు తెచ్చుకోవడానికి అనేక కష్టాలు పడ్డాను...అనేక మందితో పోరాడను**
- **పెద్ద సభలో కూర్చునే అవకాశం కురవలకు వచ్చింది**
- **కురువలందరూ కలిసి కట్టుగా తనను గెలిపించాలి**
- **తాను ఎం.పీ అయితే కురువలు ఎదురుకుంటున్న సమస్యలతో పాటు ఎస్.సి సెర్టిఫికెట్ల కోసం పార్లమెంటు లో పోరాడుతా..బస్తిపాటి నాగరాజు..**



**ఎమ్మిగనూరు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కురువలకు పెద్దన్నలా తోడు ఉంటానని కర్నూలు పార్లమెంట్ కూటమి అభ్యర్థి బస్తిపాటి నాగరాజు భరోసా ఇచ్చారు.. కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో కురువల పిలుపు టీడీపీ గెలుపు పేరుతో నిర్వహించిన కురువల ఆత్మీయ సమావేశం కార్యక్రమంలో ఎమ్మిగనూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బీ.వి జయ నాగేశ్వర రెడ్డి తో కలిసి నాగరాజు పాల్గొన్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 40 ఏళ్లుగా కురువలకు ఎం.పీ, ఎమ్మెల్యే సీట్ ఇచ్చిన దాఖలు లేవు అని, మొదటి సారిగా రాజకీయంగా కురువలను గుర్తించి పెద్ద పీట వేసింది తెలుగుదేశం పార్టీనేనన్నారు..కురువ సామాజిక వర్గానికి చెందిన తనకు ఎంపీ టికెట్ ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు.. ఎంపీ టికెట్ తెచ్చుకోవడానికి అనేక కష్టాలు పడటంతో పాటు, అనేక మందితో పోరాడనన్నారు. ఇక కురువలకు పెద్ద చట్టసభలో కూర్చునే అవకాశం వచ్చిందని, అందరు కలసికట్టుగా ఉండి తనను గెలిపించాలని కోరారు.. తాను ఎంపీ గా గెలిస్తే కురువలు ఎదురుకుంటున్న సమస్యలతో పాటు కురువల ఎస్.సీ సెర్టిఫికెట్ల కోసం పోరాడుతానని నాగరాజు హామీ ఇచ్చారు.

## సరస్వతి పుత్రులకుబహుమానం



**నర్సంపేట, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

నర్సంపేట మండలం గురిజాల గ్రామంలోని విద్యాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో అలువాల వీరేందర్ గారి సహకారంతో గడ్డం కిష్టయ్య ఫౌండేషన్ సహకారం తో పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పారితోషకం అందించారు,మొదటి బహుమతిగా ఉమ్మళ్ళ మౌనిక (10/10)తండ్రి కుమారస్వామి 10000 రూపాయలు, రెండవ బహుమతిగా మద్రి శ్రీష్మా(9.5/10) తండ్రి వేణులకు 5000 రూపాయలు, అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యాభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించిన మండల కన్వీనర్ తపాల శీను





**దేవనకొండ, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

ఆదివారం దేవనకొండ మండలంలోని సార్వత్రిక ఎన్నికల ప్రచారం లో భాగంగా ప్రతి ఇంటింటికి గడప గడపకి వీధి వీధికి తిరుగుతూ ప్రజలకు అభివాదం చేస్తూ ఎన్నికల ప్రచారం చేస్తూ జగనన్న మేనిఫెస్టోని వివరిస్తూ ఎమ్మెల్యే అభ్యర్థి అయినటువంటి బూసినేని వీరుపాక్షి కి ఓటు వేసి మరియు ఎంపీ అభ్యర్థి అయినటువంటి బివై రామయ్య గకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని మండల కన్వీనర్ అయినటువంటి తపాల శీను ప్రజలకు తెలియజేశారు వినిపించేదే ఒకటే మాట ఫ్యాన్ గుర్తుకి మన ఓటు మా నమ్మకం నువ్వే జగన్ మళ్లీ నువ్వే రావాలి జగన్ అని జోరుగా సాగుతున్న దేవనకొండ గ్రామంలో సార్వత్రిక ఎన్నికల ప్రచారం లిమేము సిద్ధం మా బూత్ అంత సిద్ధం అంటూ ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో వైయస్సార్సిపి సీనియర్ నాయకులు వైసీపీ మండల నాయకులు ఎంపీటీసీలు సర్పంచులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీలోకి చేరికలు



**కర్నూలు, మే 05 (పీపుల్స్ మోటివేషన్):-**

కర్నూలు నగరంలోని 5వ వార్డుకు చెందిన పలువురు నాయకులు తెలుగుదేశం పార్టీలో చేరారు. కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి టి.జి భరత్ సమక్షంలో చిన్న కుమార్, యూసుఫ్, జాకీర్, పెద్ద కుమార్, విజయ్, మధు, నాగరాజు, తదితరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. టి.జి భరత్ వీరికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా టి.జి భరత్ మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వం రాబోతుందన్నారు. ప్రజలందరూ తెలుగుదేశం పార్టీవైపే మొగ్గుచూపుతున్నారని తెలిపారు. ప్రజలు ఓటు హక్కును వినియోగించుకునేలా నాయకులు చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. తాను గెలిచిన తర్వాత ప్రజల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కేవీ సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత కేవీ సుబ్బారెడ్డి, 5వ వార్డు ఇంచార్జి బాలు, సురేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.